ఆదివారం 28 జూలై 2024

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 70 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

రాష్ట్రంపై వివక్ష



- మోదీ రాష్ట్రాన్ని తీరని అన్యాయం చేశారు
- గుజరాత్, బీహార్‌లా తెలంగాణకు నిధులు ఇవ్వాలని ఆయన్ను కోరాం
- వివక్ష చూపకుండా పెద్దన్నలా వ్యవహరించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేసాం
- ఈ మాటలు నేను ఎక్కడో చెవిలో చెప్పలేదు. ఆదిలాబాద్ సభలో అందరి ముందే చెప్పా
- అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి.. డిప్యూటీ సీఎం చేస్తా
- అక్బరుద్దీన్‌కు మాట ఇస్తున్నా.. నాలుగేళ్లలో పూర్తి చేస్తాం
- పాతబస్తీలో మెట్రో నిర్మాణం చేపడతామన్న రేవంత్ రెడ్డి
- అభివృద్ధి చేసి చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ కోసం ఓట్లు అడుగుతానన్న సీఎం
- అందుకే, అక్బరుద్దీన్‌కు కొడంగల్ బీఫామ్ ఇచ్చి గెలిపిస్తానన్న సీఎం

హైదరాబాద్

పాతబస్తీ మెట్రో నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పాత బస్తీలో మెట్రో నిర్మాణంపై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలపై సీఎం మాట్లాడుతూ... పాతబస్తీ అంటే ఓల్డ్ సిటీ కాదని.. అది ఒరిజినల్ సిటీ అని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా వయబుల్ గ్యాప్ ఫండ్ తీసుకువచ్చి హైదరాబాద్ మెట్రో నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఓల్డ్ సిటీకి మెట్రో రైల్ అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పాతబస్తీ మెట్రోకు శంఖుస్థాపన చేశామన్నారు. రెండో దశలో 78 కి.మీ మెట్రో ప్రాజెక్టు కోసం కేంద్రానికి నివేదిక సమర్పించామన్నారు. నాలుగేళ్లలో ఓల్డ్ సిటీ మెట్రో పనులు పూర్తి చేసే బాధ్యత తమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పాతబస్తీలో మెట్రో రైలు నిర్మాణాన్ని - మిగతా3లో

మావోయిస్టుల కోసం జల్లెడ

- మరోవైపు తెలంగాణ చత్తీస్‌గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో హై అలెర్ట్
- మావోయిస్టులను మట్టుబెట్టేందుకు పోలీస్ బలగాలు వ్యూహాత్మకంగా అడుగులు
- జూలై 28 నుండి ఆగష్టు 3వ తేదీ వరకు జరుగనున్న మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు

హైదరాబాద్

ఒకవైపు ఎన్‌కౌంటర్ల పరంపర కొనసాగుతుంటే.. మరోవైపు తెలంగాణ చత్తీస్‌గడ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో హై అలెర్ట్ కొనసాగుతోంది. మావోయిస్టులను మట్టుబెట్టేందుకు పోలీస్ బలగాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే జూలై 28 నుండి మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్కరణ వారోత్సవాల నేపథ్యంలో మళ్లీ టెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు ముందస్తుగా అప్రమత్తం అయ్యారు. అడవులను జల్లెడ పడుతూ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మరోవైపు మావోయిస్టు పార్టీ కూడా అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పిలుపు నిచ్చింది.. జూలై 28 నుండి ఆగష్టు 3వ తేదీ వరకు జరుగనున్న మావోయిస్టు పార్టీ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీలో హై అలర్ట్ కొనసాగుతోంది. ఒకవైపు పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుంటే, మరో వైపు మావోయిస్టులు లేఖలు విడుదల - మిగతా3లో

ఘోర రోడ్డు ప్రమాదం..

- అదుపుతప్పి లోయలోపడ్డ టాటా సుమో..
- ఒకే కుటుంబంలోని 8 మంది దుర్మరణం..
- మృతుల్లో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, ఐదుగురు చిన్నారులు

కాళేశ్వరం వెళ్లి ఏం సాధించావ్ కేటీఆర్

- బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా..
- గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదాయాలను పాటించలేదు
- కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా
- పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు
- తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారు
- బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు

కరీంనగర్

కాళేశ్వరంకు పోయిన వాళ్ళందరూ నాస్తికులే అని.. అందుకే గుడి యొక్క సాంప్రదాయాలను పాటించలేదని బీఆర్ఎస్ నేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... గర్భగుడి లోపలికి వెళ్లేముందు ఎలా ఉండాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలీదా అని ప్రశ్నించారు. గర్భగుడిలోకి వెళ్లే భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి వెళ్లాలని గుడి వద్ద బోర్డు ఉంటుందన్నారు. దీన్ని ధిక్కరించి బీఆర్ఎస్ నేతలను గుడిలోకి వెళ్లారని విమర్శించారు. “టెంపుల్ ముందు బోర్డు కనపడలేదా..కళ్ళు దొబ్బినాయా - మిగతా3లో

అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు

- ఐఎస్ఐ భారీ కుట్ర!
- పవిత్ర యాత్రలో విధ్వంసం సృష్టించేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు సమాచారం
- తీర్థయాత్ర సమయంలో సామాన్య పౌరులే టార్గెట్‌గా ఉగ్రదాడికి ప్లాన్
- పంజాబ్, దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ నాయకులు, హిందువులను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టిచేందుకు ఐఎస్ఐ ప్రణాళిక

టార్గెట్ 2026

- గ్రేటర్‌పై కాంగ్రెస్ గురి...
- గతంలో ఎన్నడూ లేని విధంగా మహానగరాభివృద్ధికి సర్కారు వరాల జల్లు
- సమైక్య పాలనతో పాటు 2014 తర్వాత ప్రత్యేక పాలనలోనూ ఈ స్థాయిలో నిధులు కేటాయించిన దాఖలాల్లేవు

హైదరాబాద్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ కి తెరదీసిందా? అన్న ప్రశ్నకు రాష్ట్ర బడ్జెట్‌లో చేసిన కేటాయింపులే అవునని సమాధానం చెబుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మహానగరాభివృద్ధికి సర్కారు వరాల జల్లు కురిపించింది. సమైక్య పాలనతో పాటు 2014 తర్వాత ప్రత్యేక పాలనలోనూ ఈ స్థాయిలో నిధులు కేటాయించిన దాఖలాల్లేవు. పైగా గ్రేటర్ ప్రజల జీవితాలను ప్రభావితం చేసే జీహెచ్ఎంసీ, - మిగతా3లో

నీతి ఆయోగ్ కీలక భేటీకి నితీశ్ కుమార్ డుమ్మా

- మరోసారి చర్చనీయాంశంగా సీఎం వ్యవహారశైలి
- ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్
- ఈ భేటీకి బీహార్ తరపున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరు
- అయితే, మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ కీలక భేటీకి సీఎం నితీశ్ హాజరుకాకపోవడంపై దేశ రాజకీయాల్లో అప్పుడే చర్చ మొదలైంది
- తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది

ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి లేని ఉపయోగం

- హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చి కిషన్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్
- సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఏం తెచ్చారు
- కేంద్ర బడ్జెట్‌ను సిద్ధం చేయడానికి ముందే రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశాం

హైదరాబాద్

కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్ర మంత్రులు అయినా రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు తెచ్చి కిషన్ రెడ్డి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.. సికింద్రాబాద్ ఎంపీగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్‌కు ఏం తెచ్చారని ప్రశ్నించారు. కేంద్ర పర్యాటక మంత్రిగా నగరానికి చేసిందేమీ లేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధికి నిధులు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌ను సిద్ధం చేయడానికి ముందే రాష్ట్ర అవసరాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామన్నారు. అయినా ఎలాంటి సహకారం లేదని విమర్శించారు. గంగా ప్రక్షాళనకు బడ్జెట్ కేటాయించిన కేంద్రం.. మూసీ అభివృద్ధికి మాత్రం ఎందుకు ఇవ్వదని నిలదీశారు. కారణం లేకుండానే కేసీఆర్ నీతి అయోగ్ సమావేశానికి వెళ్లలేదని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, దానికి - మిగతా3లో

సహజ వనరుల నివారణ మరియు హానికరమైన మైనింగ్ పద్ధతులను తగ్గించడం ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ప్రత్యేకత, ఘనంగా లాడియా డైమండ్ స్టోర్ ప్రారంభం

జూలై 27,2024, హైదరాబాద్:(తెలంగాగీతం) భారతదేశంలోనే అతిపెద్ద ల్యాబ్-గ్రోన్ డైమండ్ షోరూం లాడియా, పంజాగుట్టలో లాడియా రెండవ స్టోర్‌ను తేజస్వి ప్లాజాలో ఏర్పాటు చేసిన లాడియా రెండో స్టోర్ ను మాజీ పార్లమెంటు సభ్యుడు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, టీపీసీసీ జాతీయ అధికార ప్రతినిధి మధు యాస్కిగౌడ్, ప్రముఖ సిని నటి శ్రీమతి సంయుక్త మీనన్ తో కలసి లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. లాడియా ల్యాబ్‌లో రూపుదిద్దుకున్న వజ్రాభరణాలు ప్రపంచంలో ప్రత్యేకమైనవి. లాడియా ఆవిష్కరణ వినియోగదారుల విశ్వాసాన్ని చూరగొన్నది. వజ్రాలను అందరికి అందుబాటులోకి తెచ్చేందుకు లాడియా కృషి చేస్తోంది. ఈ సందర్భంగా లాడియా డైరెక్టర్ అఖిల్ వేములూరి విలేకరులతో మాట్లాడుతూ.. భారతదేశం వజ్రాల ల్యాబ్ -గ్రోన్ వజ్రాల రంగంలో గణనీయమైన పురోగతిని సాధించిందన్నారు. ఈ రంగంలో వినూత్న ఆలోచనలతో విభిన్న ఆవిష్కరణలకు లాడియా

కట్టుబడి ఉన్నాదని తెలియజేయడానికి సంతోషిస్తున్నామన్నారు. హైదరాబాద్ పంజాగుట్టలోని జ్యువెలరీ హబ్‌లో రెండవ స్టోర్‌ను ప్రారంభిచడం గౌరవంగా ఉందని, సహజ వనరుల నివారణ మరియు హానికరమైన మైనింగ్ పద్ధతులను తగ్గించడం ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ప్రత్యేకత అని తెలిపారు. లాడియా ల్యాబ్‌లో రూపుదిద్దుకునే వజ్రాభరణాలు కచ్చితమైన నాన్యతాప్రమాణలతో తయారు చేయబడతాయి, ఇక్కడ ఎంతో నైపుణ్యం కలిగిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వజ్రాభరణాలు తయారు చేస్తారని చెప్పారు. ఇక్కడ ల్యాబ్‌లో తయారు చేయబడే సహజమైన ప్రకృతి సిద్ధమైన వజ్రాభరణాలు మేలు కలిగిస్తాయని పేర్కొన్నారు. ల్యాబ్‌లో చేయబడిన వజ్రాలు సహజ వజ్రాల వలె అదే రంగు మరియు స్పష్టత స్థాయిని ఉపయోగించి కూడా గ్రేడ్ చేయబడినవిగా తెలిపారు. లాడియాలో తయారు చేయబడిన బంగారు వజ్ర ఆభరణాలు విస్తృత ఎంపికతో లభిస్తాయని, నెక్లెస్‌లు, బ్యాంగిల్స్, పెండెంట్‌లు, కంకణాలు, చెవిపోగులు, ఝుమ్‌కాస్, ఉంగరాలు ప్రత్యేకమైన ల్యాబ్లో పోల్కిస్, కస్టమైజేషన్-మేక్ యూరోన్ డిజైన్‌లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తమ వజ్రాల ఆభరణాలు డైమండ్ గ్రేడింగ్ సర్టిఫికేషన్‌లో గ్లోబల్ అథారిటీ అయిన నుంచి ధృవీకరించినట్లు పేర్కొన్నారు. వినియోగదారులకు క్యారెట్ డైమండ్ ధర రూ. 24,999 తో విభిన్న సేకరణలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

అమర్‌నాథ్ యాత్రకు ఉగ్రముప్పు

జమ్మూ: పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు ఉగ్ర ముప్పు పొంచి ఉందా. అంటే అవుననే అంటున్నాయి నిఘా వర్గాలు. పవిత్ర యాత్రలో విధ్వంసం సృష్టించేందుకు పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలకు శుక్రవారం సమాచారం అందింది. ఖలిస్తానీ ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా సహకారంతో ఐఎస్ఐ ఈ కుట్రకు తెరతీసినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. తీర్థయాత్ర సమయంలో సామాన్య పౌరులే టార్గెట్‌గా ఉగ్రదాడికి ప్లాన్ వేసినట్లు దర్యాప్తులో తేలింది. పంజాబ్, దేశ రాజధాని ఢిల్లీలోని బీజేపీ నాయకులు, హిందువులను లక్ష్యంగా చేసుకుని విధ్వంసం సృష్టిచేందుకు ఐఎస్ఐ ప్రణాళిక రచించినట్లు సదరు వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. పంజాబ్ గ్యాంగ్‌స్టర్‌లు, రాడికల్ గ్రూపులు ఈ దాడి కోసం ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపినట్లు అధికారులు చెబుతున్నారు.

కశ్మీర్‌లోకి చొరబడ్డ ఉగ్రవాదులు?

దేశంలోని వివిధ ప్రాంతాల్లో విధ్వంసం సృష్టించడానికి పాకిస్థాన్ నుంచి ఏడుగురు ఉగ్రవాదులు కశ్మీర్‌లోని ప్రవేశించారని ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ క్రమంలోనే పఠాన్‌కోట్ సమీపంలోని ఓ గ్రామంలో అధునాతన ఆయుధాలతో అనుమానిత ఉగ్రవాదుల కదలికలను గుర్తించాయి. జమ్మూ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా భద్రతా బలగాలపై జరుగుతున్న దాడుల వెనుక పాకిస్థాన్ కుట్ర ఉన్నట్లు సైనికులు అనుమానిస్తున్నారు. అధికారులు అప్రమత్తమై ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. ఉగ్ర కుట్రల హెచ్చరికల నేపథ్యంలో

అప్రమత్తమైన భారత బలగాలు అమర్‌నాథ్ యాత్రకు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలో అమర్‌నాథ్ గుహల్లో సహజసిద్ధంగా ఏర్పడే మంచు లింగాన్ని దర్శించుకునేందుకు ఏటా దేశ నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు తరలి వస్తుంటారు. ఈ ఏడాది జూన్ 29న యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ 4 లక్షలకుపైగా భక్తులు దేశ విదేశాల నుంచి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

నీతి ఆయోగ్ కీలక భేటీకి నితీశ్ కుమార్ డుమ్మా

జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ ఇవాళ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో నీతి ఆయోగ్ మీటింగ్ జరుగుతోంది. ఇవాళ ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ - 2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరపున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. అయితే, మోదీ అధ్యక్షతన జరుగుతున్న ఈ కీలక భేటీకి సీఎం నితీశ్ హాజరుకాకపోవడంపై దేశ రాజకీయాల్లో అప్పుడే చర్చ మొదలైంది. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా

తెలుస్తోంది.

నీతి ఆయోగ్ మీటింగ్ నుంచి వాకౌట్ చేసిన పశ్చిమబెంగాల్ సీఎం

ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా.. తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. అంతే నామైక్‌ను మ్యూట్ చేసేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం 5 నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. విపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వకపోవడం అవమానకరం' అని సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం దీదీ విలేకరులతో అన్నారు.

విపక్ష పాలిత రాష్ట్రాల సీఎంలు గైర్హాజరు

ఇక ఈ భేటీని విపక్ష పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు బాయ్‌కాట్ చేశారు ఇటీవలే కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలపై వివక్ష చూపిందని ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాలపై మోదీ సర్కార్ నిర్లక్ష్యం వహించిందని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బడ్జెట్ కేటాయింపుల తీరుకు నిరసనగా నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశాన్ని పలువురు సీఎంలు బహిష్కరించారు. వీరిలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఎంకే స్టాలిన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, భగవంత్ మాన్, సుఖ్‌విందర్ సింగ్ సుఖు ఉన్నారు. జార?ండ్ సీఎం హేమంత్ సొరేన్ కూడా భేటీకి గైర్హాజరయ్యే అవకాశం ఉన్నదని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. తాను నీతి ఆయోగ్ భేటీకి హాజరు కాలేనని కేరళ సీఎం విజయన్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు.

భార్యను చూడటానికి బస్సునే ఎత్తుకెళ్ళిన ఘనుడు

ఆత్మకూరు డిపో నుండి తెల్లవారుజామున తెచ్చానని ఒప్పుకున్న దరగయ్య

ముచ్చుమర్రిలో బస్సును స్వాధీనం చేసుకున్న పోలీసులు

భార్యను చూద్దామని బస్సు తెచ్చానని పోలీసులకు చెప్పిన ఘనుడు

నందికొట్కూరు27, జూలై, తెలంగాణగీతం:భార్యను చూడటానికి ఏకంగా ఏపి ఎస్ ఆర్టీసి బస్సునే తెచ్చాడు ఓ ఘనుడు. విషయం తెలుసుకున్న పోలీసులు బస్సును ఆపి అతన్ని అదుపులోకి తీసుకొని విచారించగా నా భార్య ఇదే గ్రామంలో ఉంది. నా భార్యను చూసేందుకు ఏమి లేకపోవడంతో బస్టాండ్ లో బస్సు ఉందని, తలాలూ బస్సుకే ఉండటంతో బస్సును తెచ్చుకున్నానని పోలీసులకు సమాధానం ఇచ్చారు అతను. ఈ సంఘటన పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో చోటుచేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ... ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన దరగయ్య అనే వ్యక్తికి ముచ్చుమర్రి గ్రామానికి చెందిన మహిళతో వివాహం అయ్యింది. వృత్తి రీత్యా దరగయ్య డ్రైవర్ గా పని చేస్తున్నారు. అయితే ఇతనికి మతి స్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు, అతని బంధువులు తెలిపారు. గత కొన్నిబరోజులుగా భార్య ముచ్చుమర్రి గ్రామంలో ఉండటంతో దరగయ్య భార్యను చూడాలని అనుకొని తెల్లవారుజామున ఆత్మకూరు బస్టాండ్ వద్దకు వచ్చాడు. అతను ముచ్చుమర్రి కి వెళ్లేందుకు ఏమి లేవని బస్టాండ్ లో బస్సును ఎక్కి చూడగా బస్సుకే తాళాలు ఉండటం చూసి బస్సును తీసుకెళ్ళి చూసొద్దామని బస్సు ఎత్తుకెళ్లాడు ఆ ఘనుడు. ఆత్మకూరు డిపోలో డ్రైవర్ వచ్చి బస్సు చూడగా కనిపించకపోవడంతో బస్సు లేదని ఆత్మకూరు డిపో అధికారులకు తెలిపారు. వెంటనే బస్సు ఎటువెళ్లిందని సీసీ కెమెరాలు పరిశీలించగా బస్సు నందికొట్కూరు వైపు వెళ్లిందని తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. ముచ్చుమర్రి వైపు బస్సు వెళ్లిందని తెలిసి ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ కు ఆర్టిసి అధికారులు పిర్యాదు చేశారు. ముచ్చుమర్రి ఏ ఎస్ ఐ కృష్ణుడు బస్సును ఆపి దరగయ్యను అదుపులోకి తీసుకుని, బస్సును స్వాధీనం చేసుకున్నారు. దరగయ్యను విచారించగా భార్యను చూసేందుకు బస్సు తెచ్చానని ఒప్పుకున్నట్లు తెలిపారన్నారు. బస్సును ఆత్మకూరు డిపో వారికి అప్పగించినట్లు ఏ ఎస్ ఐ కృష్ణుడు తెలిపారు.. దరగయ్యను మతి స్థిమితం సరిగ్గా లేకపోయినప్పటికీ బస్సును ఎక్కడ ప్రమాదానికి గురికాకుండా ముచ్చుమర్రి కి తీసుకురావడం విశేషం.. ఏది ఏమైనప్పటికి ఆత్మకూరు డిపోలో బస్సు కే తాళాలు పెట్టడం అక్కడ పని చేస్తున్న డ్రైవర్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు..

నీతి ఆయోగ్ 'విఫలమైన ఆలోచన' ఆర్జేడీ నేత మనోజ్ ఝా

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వానికి చెందిన పబ్లిక్ పాలసీ సంస్థ 'నీతి ఆయోగ్' విఫలమైన ఆలోచన' అని బీహార్‌కు చెందిన ఆర్జేడీ నేత మనోజ్ ఝా విమర్శించారు. ఒక నిర్దిష్ట లక్ష్యం కోసం ఏర్పడిన ఈ సంస్థ ఖచ్చితంగా ఏమీ సాధించలేదని అన్నారు. శనివారం ఏఎన్ఐ వార్త సంస్థతో మనోజ్ ఝా మాట్లాడారు. 'నీతి ఆయోగ్ అంటే ఏమిటి? ఇది ఒక నిర్దిష్ట వార్షిక విధానం కోసం ఏర్పడిన సంస్థ. దాని నుంచి ఏమి సాధించాం? ఖచ్చితంగా ఏమీ లేదు' అని అన్నారు. కాగా, ప్లానింగ్ కమిషన్‌తో సమస్య ఏమిటి? అని మనోజ్ ఝా ప్రశ్నించారు. నెహ్రూ కాలం నాటి ప్లానింగ్ కమిషన్ స్థానంలో నీతి ఆయోగ్ ఏర్పడిందని తెలిపారు. అయితే నెహ్రూ కాలం నాటి అనేక విధానాలను కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్నదని విమర్శించారు. 'నీతి ఆయోగ్ ఒక వైఫల్యం. విఫలమైన ఆలోచన. బీజేపీకి 240 సీట్ల తీర్పు కూడా అదే సందేశాన్ని కలిగి ఉంది. సమిష్టిని పునరుద్ధరించాలి' అని అన్నారు. మరోవైపు బీజేపీపై కూడా మనోజ్ ఝా మండిపడ్డారు. 'ఇండియా బ్లాక్ మధ్య సమన్వయం లోపించిందని బీజేపీ భావిస్తే, వారు పొరబడుతున్నారు. సమన్వయం కలిగి ఉండటం లేదా లేకపోవడం పూర్తిగా భిన్నమైన విషయం. కానీ మేమంతా ఏకతాటిపై ఉన్నాం' అని అన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

అతివేగం ఒకే కుటుంబానికి చెందిన 8 నిండు ప్రాణాలను బలితీసుకుంది. జమ్ముకశ్మీర్ రాష్ట్రంలోని అనంతనాగ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకొచ్చి ఓ టాటా సుమో అదుపుతప్పి లోయలోకి దూసుకెళ్లింది. ఫల్టీలు కొడుతూ కిందకు పడిపోయింది. డక్సుమ్ ఏరియాలో శనివారం మధ్యాహ్నం ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. కిష్టవార్ జిల్లాకు చెందిన ఒకే కుటుంబ సభ్యులు తమ గమ్యానికి చేరుకునే క్రమంలో మార్గమధ్యలో ప్రమాదం బారినపడ్డారు. టాటా సుమోలోని 8 మంది అక్కడికక్కడే మృత్యువాతపడ్డారు. మృతుల్లో ఒక పురుషుడు, ఇద్దరు మహిళలు, ఐదుగురు చిన్నారులు ఉన్నారని పోలీసులు తెలిపారు. ప్రమాదం గురించి తెలిసిన వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టామన్నారు. ఘటన సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.

ఉక్రెయిన్ పర్యటనకు మోదీ రెడీ?

న్యూఢిల్లీ: ఉక్రెయిన్‌పై రష్యా 2022లో సైనిక చర్యకు దిగిన తర్వాత తొలిసారి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉక్రెయిన్‌లో పర్యటనకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెలలో ఆయన కీవ్ పర్యటనకు వెళ్లనున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈనెల ఆరంభంలో మోదీ రష్యాలో రెండు రోజులు పర్యటించారు. ఉక్రెయిన్ జాతీయ దీనోత్సవం ఆగస్టు 24న జరుగనున్నందున దాదాపు ఆ సమయానికి కాస్త అటూఇటూగా కీవ్‌లో మోదీ పర్యటించే అవకాశం ఉందని చెబుతున్నారు. నరేంద్ర మోదీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాడిమిర్ జెలెన్స్కీ ఇటీవల ఇటలీ వేదికగా జరిగిన జీ-7 శిఖరాగ సదస్సులో భాగంగా భేటీ అయ్యారు. దీనికి ముందు గత ఏడాది మేలో హిరోషిమాలో జరిగిన జీ-7 సమ్మిట్‌లోనూ ఉభయులూ కలుసుకున్నారు. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల ను మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు కూడా ప్రధాని మోదీ ప్రకటించారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య శాంతియుత పరిష్కారానికి చర్చలు, దౌత్యమార్గమే పరిష్కారమని భారత్ మొదట్నించీ స్పష్టంగా చెబుతూ వస్తోంది. ఈ దిశగా అవసరమైన సహకారం అదించేందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో వరుసగా మూడోసారి విజయం సాధించిన మోదీకి జెలెన్స్కీ ఫోన్ చేసి అభినందించారు. తమ దేశంలో పర్యటించాలని కూడా కోరారు. ఈ నేపథ్యంలో ఆగస్టు ద్వితీయార్ధంలో మోదీ ఉక్రెయిన్ పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. కాగా, ఉక్రెయిన్ పర్యటన తర్వాత పోలాండ్‌లో కూడా మోదీ పర్యటించనున్నట్టు తెలుస్తోంది. నాలుగు దశాబ్దాల తర్వాత పోలాండ్‌లో ఒక భారత ప్రధాని పర్యటించనుండటం కూడే మొదటిసారి అవుతుంది.

కాళేశ్వరం వెళ్లి ఏం సాధించావ్ కేటీఆర్

-మొదటిపేజీ తరువాయి

కేటీఆర్” అంటూ మండిపడ్డారు. అసలు కేసీఆర్ కొడుకు కేటీఆర్ దేవుడిని నమ్ముతారా.. ఆయన అతి పెద్ద నాస్తికుడు అంటూ వ్యాఖ్యలు చేశారు. గుడికి వెళ్లిన వారిలో సంగం మంది నాస్తికులే కాబట్టి అక్కడి సాంప్రదాయాలను పాటిం చలేదని మండిపడ్డారు. ఇది పూర్తి హిందూ ధర్మాన్ని అవమా నించినట్లే అని అన్నారు. తాము ఉన్నామని చెప్పుకోడానికి బీఆర్ఎస్ ఇన్ని పాట్లు పడుతోందన్నారు. కాళేశ్వరం సందర్శించి ఏం సాధించారని ప్రశ్నించారు. తప్పు జరలేదు అన్న విషయాన్ని కూడా చెప్పలేకపోయారన్నారు. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. అక్కడకు వెళ్లి కేవలం దేవుడిని అవమానించడం తప్ప సాధించింది ఏమీ లేదన్నారు. హిందూ సమాజానికి బీఆర్ఎస్ క్షమాపణలు చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా?

ఎన్డీఎస్ఏకు పోలవరంపై లేని శ్రద్ధ కాళేశ్వరంపై ఎందుకన్న కేటీఆర్ వ్యాఖ్యలపై బండి మండిపాడ్డారు. కాళేశ్వరంలో తప్పు జరిగిందని కేటీఆర్ ఒప్పుకున్నట్టేనా అని ప్రశ్నించారు. పోలవరానికి కాళేశ్వరంకు లింక్ ఎందుకు అని అడిగారు. పోలవరంలో తప్పు జరిగితే.. ఫిర్యాదు చెయ్యి కేటీఆర్ అని అన్నారు. కాళేశ్వరంలో కేసీఆర్ లక్ష కోట్లు తిన్నారని దుయ్యబట్టారు. అవకాశం ఉంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్ఎస్ కలిసినా ఆశ్చర్యపోనవసరం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ గురించి ప్రజల్లో చర్చ లేదన్నారు. ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా బీఆర్ఎస్‌ను వీడుతున్నా రన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు ఒక్కటయ్యారని... బీజేపీ ఎమ్మెల్యేలు హీరోలుగా ఫైట్ చేశారన్నారు. వికసిత్ భారత్ అజెండాగా నీగి ఆయోగ్ సమావేశం ఈరోజు జరగబోతోందని తెలిపారు. 2047 భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. అన్ని రాష్ట్రాలు ఇందులో పాల్గొని సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇందులో పాల్గొనేందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. అసెంబ్లీ వేదికగా కేంద్రాన్ని దూషించారు కాబట్టే.. తిరిగి మొహం చెల్లక నీతి ఆయోగ్ సమావేశానికి కాంగ్రెస్ హాజరుకా వడంలేదని అన్నారు. ఇది ముమ్మాటికి తెలంగాణ రాష్ట్రాన్ని

నష్టాన్ని చేకూరుస్తుందని కేంద్రమంత్రి వెల్లడించారు..

తెలంగాణకు కేటాయింపులున్నాయ్...

కొంత మంది మంత్రుల భాషను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. విమర్శలు చేయాలి తప్ప వ్యంగ్య వ్యాఖ్యలు సరికాదని.. గత ప్రభుత్వం మాదరిగా ఇప్పటి ప్రభుత్వంలోని మంత్రులు కూడా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభవృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరు వేల కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్‌లో లక్షల మంది తెలంగాణ మహిళలకు ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి బీజేపీపై విమర్శలు గుప్పిస్తారన్నారు. కేంద్ర సహకారాన్ని కేసీఆర్ తీసుకోలేదని.. అందుకు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని కొత్త అసెంబ్లీ సాక్షిగా మంత్రులే దుయ్యబట్టారని తెలిపారు. గత పదేళ్లుగా కేసీఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడలేదన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం పదిలక్షల నిధులను కేటాయించిందని వెల్లడించారు. గత ఏడాది తెలంగాణ పర్యాటనలో భాగంగా పలు జిల్లాలో అనేక అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారన్నారు. కమిషన్లకు కక్కుర్తి పడి కేంద్రం నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ఎక్కువ ధరకు కేసీఆర్ కరెంట్‌ను కొనుగోలు చేశారని మండిపడ్డారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ కూడా కేంద్రానికి సహకారం అందిస్తారా? లేక గత ప్రభుత్వం మాదిరిగానే ఎక్కువ ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదన్నారు. “గతంలో షాడో సీఎంగా ఉన్న నువ్వు.. వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేసినప్పుడు సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ పెట్టాలని కేంద్రాన్ని గతంలో ఎందుకు అడగలేదు” అని ప్రశ్నించారు. నిన్నటి రాష్ట్ర బడ్జెట్‌లో సిరిసిల్ల రాష్ట్ర పరిశ్రమపై ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. తెలంగాణకు కేంద్రం ఎంతో చేసినప్పటికీ నిన్నటి అసెంబ్లీలో కేంద్రానికి వ్యతిరేకంగా శాసనసభ తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా?.. లేక కొట్లాటలా అని ప్రశ్నించారు. కేసీఆర్ పంథాన్నే నేడు కాంగ్రెస్ సర్కార్ పాటిస్తోందని విరుచుకుపడ్డారు.

బడ్జెట్‌పై విమర్శలు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పైనా బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలకు సంబంధించి బడ్జెట్ ఎలాంటి కేటాయింపులు చేపట్టలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఆదాయానికి, వ్యయానికి పొంతనే లేదన్నారు. కాంగ్రెస్ 420 హామీలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవన్నారు. రుణమాఫీకి 30 వేల కోట్లు అవసరమని చెప్పి.. కేవలం 15 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. రైతు భరోసా ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రధాని ఫోటో పెట్టి తీరాల్సిందే అని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సహకరించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందని మరోసారి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మీరు చేయవద్దని బండి సంజయ్ హితవుపలికారు.

రాష్ట్రంపై వివక్ష

-మొదటిపేజీ తరువాయి

చేపడుతామని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయంలో చాంద్రాయణగుట్టకు వచ్చి కాంగ్రెస్ పార్టీ కోసం ఓట్లు అడుగుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... అక్బరుద్దీన్ ఒవైసీని వచ్చేసారి కొడంగల్ నుంచి పోటీ చేయించి గెలిపిస్తానని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఆయనకు కొడంగల్ బీఫామ్ ఇచ్చి.. దగ్గరుండి నామినేషన్ వేయిస్తానని.. గెలిపించి ఉపముఖ్యమంత్రిని చేస్తానన్నారు.

రియల్ వ్యాపారుల కోసం మెట్రో ప్రతిపాదన

పాతబస్తీ మెట్రో నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. మెట్రో నిర్మాణం కోసం ఎల్ అండ్ టీతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు గత ప్రభుత్వం టెండర్లు పిలిచిందని మండిపడ్డారు. రియల్ ఎస్టేట్ సంస్థల భూముల ధరలను పెంచేందుకే ఆ మార్గంలో మెట్రో రైలు ప్రతిపాదించారన్నారు. ఇప్పటికే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్ట్‌కు మంచి రోడ్లు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం మెట్రో అవసరం లేని మార్గాల్లో మెట్రో నిర్మాణానికి టెండర్లు పిలిచారని ఆరోపించారు. తమ ప్రభుత్వం ఎల్బీ నగర్ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో నిర్మిస్తుందన్నారు. పాతబస్తీకి మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.

ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీ

రెండో దశ మెట్రోకు నిధులు కోరితే కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పాతబస్తీకి, ఎయిర్ పోర్టుకు మెట్రోను కచ్చితంగా నిర్మిస్తామన్నారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి భూసేకరణను ఇప్పటికే ప్రారంభించామన్నారు. పాతబస్తీని గత ప్రభుత్వం మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది ఓల్డ్ సిటీ కాదు... ఒరిజినల్ సిటీ అని సీఎం వ్యాఖ్యానించారు. రెండో విడత మెట్రో విస్తరణపై గత ప్రభుత్వం కాకిలెక్కలు చెప్పిందని ఆరోపించారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. తాము వచ్చాక పాతబస్తీ మెట్రో ప్రాజెక్టు విషయమై రీడిజైన్ చేశామన్నారు. తాను ముఖ్యమంత్రి కాగానే పాతబస్తీ మెట్రోపై దృష్టి సారించానన్నారు. బీఆర్ఎస్ మోసం చేయడం వల్లే పాతబస్తీ మెట్రో కల నెరవేరలేదన్నారు. గత ప్రభుత్వంలా హైదరాబాద్‌ను ఇస్తాంబుల్ చేస్తాం, లండన్ చేస్తామని తాము చెప్పమని... కానీ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

పెద్దన్నలా ఉండాలని మోదీని కోరా

రాష్ట్రాల పట్ల పెద్దన్నలా వ్యవహరించాలని తాను ప్రధాని మోదీని పలుమార్లు కోరానన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ప్రధానిని పెద్దన్న అంటే తప్పేమిటని ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని మోదీని కోరినట్లు చెప్పారు. కానీ కేవలం బీహార్, గుజరాత్ రాష్ట్రాలకే అధిక నిధులు కేటాయించారని ఆరోపించారు.

మెట్రో నిర్మాణంపై ఎల్ అండ్ టీతో చర్చలు జరుగుతున్నాయన్నారు. హైటెక్ సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్ వరకు నిర్మాణానికి టెండర్లు గత ప్రభుత్వం పిలిచిందన్నారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ వరకు 33 కి.మీ. నిర్మాణానికి టెండర్లు వేశామని.. స్థిరాస్తి సంస్థలకు మేలు చేసేందుకే..ఆ మార్గంలో మెట్రో అని తనపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ నుంచి ఎయిర్‌పోర్టుకు మంచి రోడ్లు ఉన్నాయన్నారు. ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం మెట్రో నిర్మించనుందన్నారు. పాతబస్తీ ప్రజలకు మేలు కలిగేలా చాంద్రాయణగుట్ట మీదుగా మెట్రో నిర్మాణం ఉంటుందన్నారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి నిధులు కోరితే.. కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రెండో దశ మెట్రో నిర్మాణానికి భూసేకరణను ఇప్పటికే మొదలుపెట్టామన్నారు. పాతబస్తీ, ఎయిర్‌పోర్ట్‌కు మెట్రోను కచ్చితంగా నిర్మించి తీరుతామని రేవంత్ వెల్లడించారు.

హరీశ్‌రావుపై సీఎం ఫైర్

అంతకుముందు కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు ఇంకా ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. గొర్రెల పథకంలో రూ.700 కోట్లు స్వాహా చేశారని.. బతుకమ్మ చీరల విషయంలో కూడా దోపిడీ జరిగిందన్నారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్.. అమ్మకాల లెక్కలు చెప్పట్లేదన్నారు. బీఆర్ఎస్ నేతలు వేల

కోట్ల విలువచేసే భూములు అమ్మేశారన్నారు. కాళేశ్వరంలోనూ భారీ స్థాయిలో అవినీతి జరిగిందన్నారు. ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన గొర్రెల పంపిణీ.. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్లపై విచారణకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. పాలమూరు జిల్లా ప్రజలకు కేసీఆర్‌కు ఏం ద్రోహం చేశారని ప్రశ్నించారు. పాలమూరు ప్రజలు అంటే కేసీఆర్‌కు ఎందుకు కోపమన్నారు. పాలమూరు జిల్లా ప్రాజెక్టులను పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. పాలమూరు వెనుకబాటుకు బీఆర్ఎస్సే కారణమన్నారు. రంగారెడ్డిజిల్లాలో కూడా వేల కోట్ల విలువైన భూములు అమ్మేశారన్నారు. బీఆర్ఎస్ ఆలోచన, విధానం రెండూమారలేదన్నారు. బీఆర్ఎస్ తీరు వల్లే కేంద్ర బడ్జెట్‌లో ఒక్కపైసా కూడా రాలేదని విమర్శించారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని.. చేవెళ్ల- రంగారెడ్డి ప్రాజెక్టుకు నిర్వీర్యం చేశారని విమర్శించారు. కట్టడాల గురించి చెబుతున్నారు.. అప్పుల సంగతేంటని ప్రశ్నించారు. సభ్యులు మాట్లాడే తప్పును సరిచేసే బాధ్యత తనకుందన్నారు. సభలో అబద్ధాలు మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. హరీశ్‌రావు అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ల దగ్గర మీటర్లు పెడతామని.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంతకాలు చేసిందన్నారు. ప్రతిపక్షం విలువైన సూచనలు చేస్తే తీసుకుంటామని సూచించారు. ప్రతిపక్ష నేత రాకపోయినా ఆ సమయాన్ని వారి పార్టీకి ఇచ్చామన్నారు. మీటర్లు పెట్టమన్నా.. పెట్టలేదని హరీష్ పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. కేంద్రం, రాష్ట్రం, డిస్కంలు 2017 జనవరిలో ఒప్పందం చేసుకున్నా యన్నారు. 2017జూన్ 13లోపు మోటార్లకు మీటర్లు పెడతామని సంతకం చేశారని తెలిపారు. అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, గోపాల్‌రావు సంతకాలు చేశారన్నారు. మోటార్లకు మీటర్లు పెడతామని ఒప్పుకున్నారని తెలిపారు. హరీశ్‌రావుకు హాఫ్ నాలెడ్జ్, పెద్దాయనకు ఫుల్ నాలెడ్జ్ అంటూ ఎద్దేవా చేశారు. హరీశ్ చెప్పిన తప్పులను రికార్డుల నుంచి తొలగించాలని సీఎం రేవంత్ కోరారు.

టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్ : టీజీ ఎడ్‌సెట్, టీజీ పీఈసెట్ కౌన్సెలింగ్‌కు సంబంధించి ఉన్నత విద్యామండలి షెడ్యూల్ విడుదల చేసింది. టీజీ ఎడ్‌సెట్ ద్వారా బీఈడీ కాలేజీల్లో, పీఈసెట్ ద్వారా ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఎడ్‌సెట్, పీఈసెట్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 31 నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

ఎడ్‌సెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 8వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 12 నుంచి 16వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 21న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 22 నుంచి 23వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 24న వెబ్ ఆప్షన్స్‌ను

ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 30వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 31 నుంచి సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 31 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

పీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్..

అర్హులైన అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిమిత్తం ఆగస్టు 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ తేదీల్లోనే అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 13 నుంచి 14వ తేదీ మధ్యలో ఎన్‌సీసీ, సీఏపీ, పీహెచ్, స్పోర్ట్స్ అభ్యర్థుల సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయనున్నారు. 14న అర్హత గల అభ్యర్థుల జాబితాను విడుదల చేయనున్నారు. 16 నుంచి 17వ తేదీ వరకు అర్హులు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు. 18న వెబ్ ఆప్షన్స్‌ను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 20వ తేదీన ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయనున్నారు. సీట్లు పొందిన అభ్యర్థులు 21 నుంచి 24వ తేదీ వరకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఆగస్టు 27 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయి.

టార్గెట్ 2026

-మొదటిపేజీ తరువాయి

జలమండలి, హెచ్ఎండీఏ, హైదరాబాద్ మెట్రో రైలు వంటి ఇతరాత్ర విభాగాలు స్టేట్ బడ్జెట్ పైనే ఆశలు పెట్టుకుని పంపిన ప్రతిపాదనలకు అంతంతమాత్రంగా నిధుల కేటాయింపులు జరిగేవి. కానీ ఈ సారి సిటీలో అభివృద్ధి, మౌలిక వసతుల నిర్వహణలో కీలక పాత్ర పోషించే వివిధ విభాగాలు ఊహించని విధంగా సర్కారు నిధులు కేటాయించింది. జీహెచ్ఎంసీ మొదలుకుని జంట నగరవాసుల దాహార్తిని తీర్చే జలమండలితో పాటు గ్రేటర్ పరిధిలో ఔటర్ బయటనున్న స్థానిక సంస్థల పరిధిలో ఆస్తుల పరిరక్షణ, విపత్తుల నివారణ కోసం ఇటీవలే ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్, అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కు సైతం రూ. 200 కోట్లను సర్కారు కేటాయించింది. ఆర్థిక సంవత్సరం(2024-25) కు సంబంధించిన రాష్ట్ర ప్రభుత్వం గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మహానగరానికి పెద్ద పీట వేసిందనే చెప్పవచ్చు.సమైక్య, ప్రత్యేక పాలనలోనూ గతంలో ఎన్నడూ లేని విధంగా సర్కారు జీహెచ్ఎంసీకి బడ్జెట్ లో తగిన ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న జీహెచ్ఎంసీకి రూ.3065 కేటాయింపులు జరపటంతో బల్ది?యాకు కాస్త ఊరట కల్గింది. వర్తమాన ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జీహెచ్ఎంసీకి రూ. 5 వేల కోట్లను కేటాయించాలని కావాలని అధికారులు కోరగా రూ. 3065 కేటాయించటంతో పాటు హైదరాబాద్ మహానగరంలో ప్రత్యేకంగా మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ఏకంగా రూ.10 వేల కోట్లను కూడా కేటాయించటం జీహెచ్ఎంసీ చరిత్రలోనే ఫస్ట్ టైమ్ గా చెప్పుకోవచ్చు.జీహెచ్ఎంసీకి రూ.3065, జలమండలికి రూ.3385 కోట్లు, హెచ్ఎండీఏకు రూ.500 కోట్లు, మెట్రో రైలు విస్తరణ (పాతబస్తీ)కి రూ.500 కోట్లు, ఏయిర్ పోర్టు మెట్రోరైలుకు రూ.100 కోట్లు, హైదరాబాద్ మెట్రో రైలుకు రూ. 500 కోట్లు, హైడ్రాకు రూ. 200 కోట్లు, మూసీ సుందరీకరణ కు రూ.1500 కోట్లు, జీహెచ్ఎంసీ పరిధిలో మౌలిక వసతుల మెరుగుకు రూ. 3050 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డుకు రూ.200 కోట్లు, ఎంఎంటీఎస్ కు జరిపిన రూ.50 కోట్లతో మొత్తం రూ.20 వేల కోట్లు కేటాయించిందంటే ముమ్ముందు హైదరాబాద్ మహానగరంలో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధితో పాటు అత్యాధునిక రవాణ వ్యవస్థ మెట్రోరైలు కూడా కొత్తగా పలు ప్రాంతాలకు అందుబాటులోకి రానుంది. ఈ బడ్జెట్ లో జరిపిన కేటాయింపులతో త్వరలోనే హైడ్రా యాక్షన్ లోకి రావటంతో పాటు మూసీ సుందరీకరణ, నగరంలో మౌలిక వసతులను మెరుగుపరిచే పనులను ప్రారంభించనున్నారు.భాగ్యనగర్ జీవనది అయిన మూసీ ప్రక్షాళన, పరిరక్షణ, సుందరీకరణ కు సంబంధించిన ఆర్థికంగా లైన్ క్లియర్ అయినట్టేనని చెప్పవచ్చు. ఏళ్ల తరబడి కాలుష్య కాసారంగ మారిన మూసీ ప్రక్షాళన, సుందరీకరణతో పాటు ఎకలాజికల్, హెరిటెజ్, మెట్రో, టూరిజం నాలుగు జోన్లుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్రాన్ని రూ. 10 వేల కోట్ల అభ్యర్థించినా, ఫలితం దక్కలేదు. కొత్త సర్కారు కొలువుదీరిన నాటి నుంచి మూసీపై ప్రత్యేక చొరవ చూపటంతో పాటు మూసీ సుందరీకరణ కోసం రాష్ట్ర బడ్జెట్ లో రూ.1500 కోట్లను కేటాయించి, సర్కారు చిత్తశుద్ధిని చాటుకుందని చెప్పవచ్చు. మూసీ పరివాహక ప్రాంతాన్ని పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్ (పీపీపీ) పద్దతిలో అభివృద్ధి చేయాలని భావిస్తున్న సర్కారు బడ్జెట్ లో కేటాయించిన రూ.1500 కోట్లను స్థల సేకరణ, మూసీలో కాలుష్య నివారణ కోసం వినియోగించనున్నట్లు సమాచారం.2020 డిసెంబర్ లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెల్చుకుని మేయర్, డిప్యూటీ మేయర్ పదవులు చేపట్టింది. బీఆర్ఎస్ పార్టీ తరపున బంజారాహిల్స్ డివిజన్ ను గెలుపొంది గద్వాల్ విజయలక్ష్మి మేయర్ గా 2021 ఫిబ్రవరి 11న ఎన్నికయ్యారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 11 తో ఆమె తన నాలుగేళ్ల పదవీ కాలం, అలాగే 2026 ఫిబ్రవరి లో కౌన్సిల్ పదవీకాలం ముగియనుంది. హైదరాబాద్ సిటీ అభివృద్ధి కోసం బడ్జెట్ లో జరిపిన భారీ కేటాయింపులతో ఎన్నికలొచ్చే లోపు మహానగర ప్రజలకు విజబిలిటీగా అభివృద్ధి పనులు చేపట్టాలన్నది సర్కారు వ్యూహంగా కన్పిస్తుంది.

ఇద్దరు కేంద్రమంత్రులున్నా రాష్ట్రానికి లేని ఉపయోగం

-మొదటిపేజీ తరువాయి

నిరసనగానే తాము ఆ సమావేశాన్ని బాయ్‌కాట్ చేస్తున్నామన్నారు. తమ్మిడిహెట్టి దగ్గర బ్యారేట్ కట్టకపోవడం వల్ల భారీ నష్టం జరిగిందని తెలిపారు. మేడిగడ్డ వద్ద నీరు పంప్ చేయడానికి అవకాశం లేదని ఎన్డీఎస్ఏ చెప్పిందన్నారు. బడ్జెట్ లో హైదరాబాద్ అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించిన సీఎం, డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జీహెఎంసీ, వాటర్ బోర్డు, మెట్రోలకు ప్రభుత్వం ఆర్థిక ఊతం ఇచ్చిందని చెప్పారు.

మావోయిస్టుల కోసం జల్లెడ

-మొదటిపేజీ తరువాయి

చేసి కాకరేపుతున్నారు. దీంతో తెలంగాణ ? చత్తిస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నివురుగప్పిన నిప్పులా మారింది.ప్రతియేట నిర్వహించే కార్యక్రమంలోనే భాగంగా జూలై 28 నుండి ఆగష్టు 3 వరకు జరిగే మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని, పీడిత ప్రజలంతా ఈ ఉత్సవాలలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ నీవురుగప్పిన నిప్పులా మారింది.. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దుల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. గోదావరి తీరం వెంట పోలీసుల నిఘా ముమ్మరం చేశారు. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, ఏటూరునాగారం, ములుగు లో ముమ్మరం తనిఖీలు కొనసాగుతున్నాయి. మరోవైపు కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. మావోయిస్టులు ఎలాంటి విధ్వంసానికి పాల్పడకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు చేపడుతున్నారు.. గోదావరిలో ఇసుక ర్యాంపుల వద్ద ఉన్న వాహనాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న వాహనాలను స్థానిక పోలీస్ స్టేషనులకు తరలించారు.ఒకవైపు పోలీసుల తనిఖీలు, హై అలెర్ట్ కొనసాగుతుంటే మరోవైపు మావోయిస్టులు లేఖలు విడుదల చేసి సవాల్ విసిరారు.. మావోయిస్టు పార్టీ అమర వీరుల వారోత్సవాలను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీంతో ఉత్సవాల నేపథ్యంలో ఏం జరుగుతుందో అనే టెన్షన్ టెన్షన్ కొనసాగుతోంది.

పట్నంలో మాజీ ఎమ్మెల్యే మాస్కు నర్సింహ్మ 4వ వర్ధంతి సభ

హైదరాబాద్27, తెలంగాణగీతం: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం లో సీపీఎం మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ వర్ధంతి సభ కూ హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు జాన్ వెస్లి, భాస్కర్.. ఈ సందర్భగా తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. మాస్కు నర్సింహ చిన్నప్పటి నుండి కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షించి పేదల పక్షాన నిలబడి పోరాట్లలు చేశారు.. ఎంపీటీసీ, ఎంఎల్ఏ ఉండి ప్రజలకూ నిరంతరం అందుబాటులోకి ఉండి ప్రజలు పక్షాన అసెంబ్లిలొ తన గళం వినిపించారు.. ఏమ్మెల్యే ఉన్న సమయంలో నియోజకవర్గంలో 30 వేల ఎకరాలు భూములకు పేదలకు పంచారు.. నాతో పాటు ఎంఎల్ఏ ఉండి ప్రజల్లా సమస్యల పై పోరాటం చేశారు.. అసెంబ్లి లొ ప్రభుత్వాని ఎండగట్టం లో ముందు ఉండేవారు...ల కిరణ్ కుమార్ రెడ్డి స్పీకర్ గా ఉన్నపుడు నర్సింహ గొప్పతనం గురించి మాట్లాడే వారు... దేశంలో బీజేపి మతోన్మాదం పెరిగి పోతుంది... మతం అనేది వ్యక్త సెచ్చ ఉండాలి.. కాని మతాలను అడ్డం పెట్టుకొని తానా మతమే గొప్ప అని ఇతర మతాలను దేశించడం మతోన్మాదం చేయటం వివాదం చేయటం సీపీఎం వ్యతిరేకం... ముస్లిం హిందూ మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు... గతంతో గుజరాత్అల్లర్లు చేసింది బీజేపి ప్రభుత్వం అనీ అన్నారు... గొడ్డు మాసం పైన రాజకీయాలు చేసింది బీజేపి.. బీజేపి మొన్న ఎన్నికల్లో 370 సీట్లు వస్తాయని ప్రచారం చేశారు.. దాని వెనుక రహస్యం 370 వస్తే రాజ్యాంగాన్ని మార్చే వేయాలని బీజేపి ప్రయత్నం చేసింది.అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టి ఓట్లుదక్కించుకునేందుకు బీజేపి ప్రయత్నం చేసిందని ప్రజా సమస్యల మిద బీజేపి పనిచేయారు... మతం మీద ఆధారపడి రాజకీయాలు చేస్తోంది బీజేపి.. రాబోయే కాలంలో మతత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాలనీ పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపి పాలనలో ప్రజాస్వామ్యం, లౌకికవాదానికి ప్రమాదం పొంచి ఉందని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. భారతదేశ మతదేశం కాదని, సెక్యూరిజం కలిగిన దేశమని గుర్తు చేశారు. సెక్యులరిజాన్ని కాపాడుకునేందుకు సమాయతం కావాలని పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహా 4వ వర్ధంతిని ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్లో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. మాట్లాడారు. మతం-మతోన్మాదం అనే అంశంపై జిల్లా సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు బీజేపీ కుట్రలు పండుతుందని విమర్శించారు. రాజకీయాల్లోకి, ప్రభుత్వంలోకి, విద్యా వ్యవస్థలోకి మతాన్ని ప్రేరేపించకూడదని గుర్తు చేశారు. తద్వారా మత విద్వేషాలు పెరిగి లౌకిక విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బీజేపీ గత పార్లమెంటు ఎన్నికల్లో 370 సీట్లను సాధించాలన్న లక్ష్యం పెట్టుకున్నదని, ఆ లక్ష్యం నీరుగారిందన్నారు. దేశ ప్రజలు గుర్తించి ఆ పార్టీకి గతంలో వచ్చిన స్థానాల కంటే తక్కువ మెజార్టీ ఇచ్చారని గుర్తు చేశారు. 370 సీట్లు సాధించి భారత రాజ్యాంగాన్ని సమూలంగా రద్దు చేసేందుకు ఆ పార్టీ ఎన్నికల్లో

మతోన్మాదాన్ని రెచ్చగొట్టిందన్నారు. బీజేపీ పాలనలో మతోన్మాదం మరింత పెరిగిందన్నారు. ముస్లిం, క్రిస్టియన్, దళితులపై దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మనిషి స్వేచ్ఛగా బతికే హక్కును భారత రాజ్యాంగం కల్పించిందన్నారు. హిందూ మాతోన్మాదంపై ఆ పార్టీ ఆసక్తి చూపుతుందని గుర్తు చేశారు. బీజేపీ రాజకీయ ఎత్తుగడలను ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. హిందుత్వ రాజ్య స్థాపన కోసం లక్ష్యంగా బీజేపీ పని చేస్తుందని క్రమంగా అగ్రకుల రాజ్యాంగంగా మారే ప్రమాదం ఉందన్నారు. సనాతన ధర్మాన్ని అందుకే అభ్యుదయవాదులు, సామాజికవేత్తలు, విద్యావేత్తలు, కమ్యూనిస్టులు వ్యతిరేకిస్తున్నారని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని ముక్క చెక్కలు చేయాలని చేస్తున్న కుట్లను సమిష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అందుకు మస్కు నర్సింహ లాంటి పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో జరిగే పోరాటాలకు మరింత ఊతం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయి నుంచే బీజేపీ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.యాదయ్య, సామెల్, జగదీష్, మధుసూదన్ రెడ్డి, కవిత, జిల్లా కమిటీ సభ్యులు రామచందర్, జగన్, సిహెచ్ జంగయ్య, కిషన్, మంచాల, యాచారం, కందుకూరు మండలాల కార్యదర్శిలు శ్యాంసుందర్, ఆలంపల్లి నరసింహ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.దోపిడీ, అసమానతలులేని సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు నిరంతరం కృషి చేశారని, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మళ్లీ ఆ పూర్వవైపాన్ని తీసుకురావాలని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మస్కు నరసింహ నాలుగో వర్ధంతిని ఇబ్రహీంపట్నంలోని వైష్ణవి గార్డెన్ నిర్వహించారు. సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి ఆయన పాల్గొన్నారు. మస్కు నర్సింహ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎర్రజెండా నాయకత్వంలోనే భూ పోరాటాలు వెల్లు విరిశాయన్నారు. ఆ పోరాట వారసునిగా మస్కు నర్సింహ అనేక పోరాటాల్లో అగ్రభాగాన నిలిచారని గుర్తు చేశారు. దోపిడీ, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం తపించారన్నారు. శ్రామిక వర్గం పక్షాన నిలబడ్డారని చెప్పారు. పేదరిక నిర్మూలనకు పని చేశారన్నారు. అసమానతలు తొలగకుండా పేదరికం నిర్మూలన సాధ్యం కాదన్నారు. ఎర్రజెండా నాయకత్వంలో నిర్వహించిన భూ పోరాటాల్లో సాధించుకున్న భూములను సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడా పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. అందుకే ఎర్రజెండా ఉద్యమాలు తగ్గించేందుకు పాలక, దోపిడి వర్గాలు ఒకటై అనేక కుట్రపూరితమైన విధానాలు ముందుకు తెస్తున్నాయన్నారు. పేదల్లో చీలికలు చేస్తున్నాయన్నారు. మతోన్మాదం కులోన్మాదాన్ని పెంచి పోషిస్తున్నాయని గుర్తు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోను ఇదే విధానాలను తీసుకుపోయేందుకు ప్రజల మధ్య వైశాల్యాలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందన్నారు. వాటిని గ్రామస్థాయిలో ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల అధిక స్థానాలు సాధించాలని సూచించారు. స్థానిక సమస్యలపై ఉద్యమాలు నిర్వహించాలన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో సమస్యలు గుర్తించాలని చెప్పారు. ఆగస్టు ఒకటి నుంచి 20వ తేదీ వరకు దశలవారీగా ఆందోళనలకు పార్టీ నాయకత్వం పిలుపునిచ్చిందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీ సభ్యులు మొదలుకొని గ్రామస్థాయి కార్యదర్శి వరకు ఉద్యమాల్లో మమేకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు కోసం సైతం క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలన్నారు. ఎన్నికల్లో వ్యవసాయ కార్మికులకు రూ12వేలు, మహిళలకు రూ.2500 ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. నేటికీ ఆ వాగ్దానం అమలకు నోచుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు, ఇళ్ల స్థలాల కోసం సైతం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. నిరుద్యోగ సమస్య రూపుమాపణంలో ప్రభుత్వం వైఫల్యం కనిపిస్తుందన్నారు. రైతుబంధు విషయంలోనూ స్పష్టత కొరవడిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదన్నారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి అవసరమైతే గ్రామపంచాయతీ స్థాయిలను ఆందోళనలకు నిర్వహించాలన్నారు. ఏకకాలంలో అన్ని గ్రామాలలో ఇలాంటి నిరసనలు వ్యక్తం చేయాలని సూచించారు. ప్రభుత్వంలో చలనం తీసుకువచ్చేందుకు సీపీఐఎం శ్రేణులు కదిలాలని పిలుపునిచ్చారు. సీపీఐఎం జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ మాట్లాడుతూ.. 1990 నుంచి మతోన్మాద విధానాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీకి సీట్లు తగ్గిన తన భావజాలాన్ని మాత్రం మార్చుకోవడం లేదని విమర్శించారు. మతోన్మాద విషాన్ని ప్రజలపై చల్లుతుందన్నారు. మత రాజకీయాలను పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ దేశ సంపదను కట్టబెడుతున్నాయని విమర్శించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు ఒకటి నుంచి 10వ తేదీ వరకు పార్టీ సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. 11 నుంచి 20వ తేదీ వరకు స్థానిక సమస్యలపై ఆందోళన నిర్వహించాలన్నారు. ఆగస్టు 29, 30, 31 తేదీల్లో షాద్ నగర్ లో నిర్వహించే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో పార్టీ సభ్యులు మొదలుకొని జిల్లా కమిటీ సభ్యుల వరకు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్మాక్యక్రమంలో సీపీఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.యాదయ్య, సామెల్, జగదీష్, మధుసూదన్ రెడ్డి, కవిత, జిల్లా కమిటీ సభ్యులు రామచందర్, జగన్, సిహెచ్ జంగయ్య, కిషన్, మంచాల, యాచారం, కందుకూరు మండలాల కార్యదర్శిలు శ్యాంసుందర్, ఆలంపల్లి నరసింహ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలి: జిల్లా అధికారి సంగీత

రంగారెడ్డి జిల్లా27, తెలంగాణగీతం: శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈ-ఆఫీసు నిర్వహణపై జిల్లా అధికారులకు, సిబ్బందికి యన్ఐసి సెంటర్ నుండి వర్చువల్ గా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత పాల్గొన్నారు. జిల్లా అధికారులందరూ ఫైళ్లన్ని ఈ-ఆఫీస్ ద్వారా పంపే విధంగా చర్యలు చేపట్టడానికి రాష్ట్ర యన్ఐసి సెంటర్ నుండి జిల్లా అధికారులకు, శాఖల అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్ఓ సంగీత మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ ద్వారా అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అధికారులందరూ ఏర్పరుచుకోవాలన్నారు. రాబోయే రోజులన్నీ సాంకేతిక పరిజ్ఞానం పైనే ఆధారపడి ఉంటాయని అందువలన ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ శశాంక గారు ఆదేశించారని గుర్తు చేశారు. శాఖల వారిగా లాగిన్స్ పెండింగులో లేకుండా త్వరతగతిన చర్యలు తీసుకోవాలన్నారు. ముందస్తు చర్యలు చేపడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, వ్యవసాయ శాఖ, మత్సశాఖ, పంచాయతీ శాఖ, ఉద్యానవన శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మైనారిటీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, పంచాయత్ రాజ్, మెప్మా మొదలైన శాఖల్లలో బల్క్ ఇమెయిల్ ఐడీలను క్రియేట్ చేసుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఇప్పటి వరకు ఐడీలు క్రియేట్ కానీ ఎడల త్వరతగతిన ఏర్పాటు చేసుకోని కావాల్సిన సాంకేతిక పరిజ్ఞాణంలో అధికారులందరూ ట్రైనింగ్ తీసుకోవాలని డిఆర్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ట్రైనింగ్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల మోత వినియోగదారులకు వాత:వేణుగోపాల్

ఇబ్రహీంపట్న27జూలై, తెలంగాణగీతం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కరెంట్ బిల్లులు మోత మోగిస్తున్నాయని ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగి కష్టంగా మారిన పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు.. విద్యుత్తు బిల్ కలెక్టర్ల నిర్లక్ష్యంతో వచ్చిన అధిక విద్యుత్తు బిల్లులను చూసి వారు లబోదిబోమంటున్నారని బిఆర్ఏస్ ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యదర్శి మడుపు వేణుగోపాల్ తెలిపారు. గత ఐదు నెలల నుండి ఎన్నికలు ఉండటంతో ప్రజలను కరెంట్ బిల్లులు కట్టొదని ఇప్పుడు ఎన్నికలు అయిపోయాక నోటీసులు ఇచ్చిమరి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని నిరుపేదలపై బలవంతపు వసూళ్లు మానుకోకపోతే ఇబ్రహీంపట్నం సబ్ స్టేషన్ ముందు వేలాది మంది ప్రజలతో ఇబ్రహీంపట్నం విద్యుత్ కార్యాలయంను ముట్టడిస్తామని వేణుగోపాల్ హెచ్చరించారు.వచ్చిన జూన్ నెలకు సంబంధించిన ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని పలు కాలనీల్లో భారీగా కరెంట్ బిల్లులొచ్చాయి.గత ప్రభుత్వంలో వచ్చే విద్యుత్తు బిల్లులతో పోలిస్తే జూన్ నెలకు సంబంధించి రెండింతలు,మూడింతలు పెరుగడం గమనార్హం అన్నారు. బిల్ కలెక్టర్లు విద్యుత్తు బిల్లులను నెలరోజులకు కాకుండా 40-45 రోజుల మధ్య తీస్తుండడంతో స్లాబ్‌లు మారి భారీగా కరెంట్ బిల్లులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు.కరెంట్ బిల్లుల విషయంపై ఏఈని వివరణ కోరుతే ఫోన్ ఎత్తడంలేదంటూ తెలిపారు. త్వరలో వేలాది మందితో ఇబ్రహీంపట్నంలోని విద్యుత్ కార్యాలయని ముట్టడిస్థామని వేణుగోపాల్ తెలిపారు.

గంజాయి మత్తులో దించి సహచర విద్యార్థినిని అత్యాచారం చేసిన భర్త

వీడియోలు తీసి అతనికి సహకరించిన అతని భార్య

న్యాయం చేసే చదువు చదువుతూ తప్పుడు దారి తొక్కిన భార్యాభర్తలు

తిరుపతి27, జూలై, తెలంగాణగీతం: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్బీ చదువుతున్న కర్నూల్ జిల్లా కల్లూరు మండలానికి చెందిన యువతి(22)కి సహచర విద్యార్థిని ప్రణవకృష్ణ(35)తో స్నేహం ఏర్పడింది. ప్రణవకృష్ణ భర్త కృష్ణకిషోర్ రెడ్డి కూడా ఎల్ఎల్బీ చివరి సంవత్సరం చదువుతున్నాడు.. అయితే ఆ అమ్మాయికి ప్రణవకృష్ణకి స్నేహం ఏర్పడడంతో తరచూ ప్రణవకృష్ణ ఇంటికి వెళ్లేది. ప్రణవకృష్ణ, కృష్ణకిషోర్ రెడ్డిలు గంజాయికి అలవాటై ఆ యువతికి కూడా గంజాయి అలవాటు చేశారు.. ఇలా ఆ యువతి గంజాయి మత్తులో ఉండగా కృష్ణకిషోర్ రెడ్డి ఆ యువతిని అత్యాచారం చేశాడు. దీన్ని కృష్ణకిషోర్ రెడ్డి భార్య ప్రణవకృష్ణ వీడియోలు తీసి ఆ యువతిని బెదిరించి నగదు, నగలు తీసుకున్నారు. ఆ తర్వాత ఆ యువతి తమ్ముడికి, ఆ యువతికి కాబోయే భర్తకు ఈ వీడియోలు పంపి డబ్బులు డిమాండ్ చేయగా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఆ

ఇదేం డ్యూటీ సార్

రంగారెడ్డి27, జూలై, తెలంగాణగీతం: అస్సలే కలెక్టర్ కార్యాలయం అదికూడా అడవి ప్రాంతం ఇక్కడ తాటకు చప్పుడైనా క్షణల్లో అప్రమత్తంగా ఉండాలి. అది పోలీస్ డ్యూటీ చేయడం అంటారు బాస్...కానీ ఈ పోలీస్ అధికారి మాత్రం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయంలో శనివారం రోజున ఉదయం గన్ పట్టుకొని సెల్ ఫోన్ లో వీడియోస్ చూసుకుంటు డ్యూటీ చేస్తున్నాడు. ఎవరొస్తే...పొతే నాకేంటే నేను మాత్రం కూర్చొని సెల్ ఫోన్ లో టిక్ టాక్ వీడియోలు చూస్తాను అంటు కెమెరాకు చిక్కాడు.



నిరుపేదలకు అండగా లిమ్స్ ఆసుపత్రి

అతి తక్కువ ఖర్చుతో అరుదైన వైద్య చికత్స అందించిన ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రి

కరోనా సమయంలో వేలాదిమంది గోగులకు ఉచిత వైద్య సేవలు అందించిన లిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం

ఇబ్రహీంపట్నం27, జూలై, తెలంగాణగీతం: మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన ఆడెపు బాలమణి గత కొన్ని నెలలుగా జీర్ణయాష్యం సరిగ్గా లేక కడుపు నొప్పితో బాధపడుతున్న బాలమణి గత రెండు రోజుల క్రితం ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆసుపత్రికి తీసురావడంతో తీవ్రంగా కడుపునొప్పి ఉండడంతో ఏలాంటి డబ్బులు ఆశించకుండా పరీక్షలు చేయడంతో బాలమణికి పేగుకు సంబంధిత ముడుతా పడటంతో 24 గంటలోపు ఆపరేషన్ చేయాలని డాక్టర్లు కుంటుంబ సభ్యులకు తెలియజేసారు.కుంటుంబ సభ్యుల వద్ద ఆర్థిక ఇబ్బందులున్నాయని, ఎలాగైనా బాలమణిని కాపాడలని వైద్యులను కోరగా వెంటనే ఆపరేషన్ ను చేసి బాలమణి ప్రాణాలు కాపాడిన ఇబ్రహీంపట్నం లిమ్స్ ఆసుపత్రి వైద్యులు, డాక్టర్ రామ్ రాజ్, డా"శంఖర్ రెడ్డి, డా"విశ్వానాథ్, డా"గౌతమ్ గారులకు కుంటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.